
జెమిని
చిత్రం
రాజీ
నా ప్రాణం
ఈ పుస్తకము వెల అణా 1

| | | |
|---|---|---|
| టి. ఆర్. రామచంద్రన్ | .... | రాము |
| శ్రీ రంజని | .... | రాజీ |
| శ్రీరామ్ | .... | డాక్టర్ రఘునాథ్ |
| ఎస్. వి. రంగరావు | .... | ధనికుడు |
| లక్ష్మీరాజ్యం (జూనియర్) | .... | రూప |
| చంద్ర బాబు | .... | పోటీ ప్రేక్షకుడు |
| వెంకట్ | .... | రెఫరీ |
| విజయరావు | .... | కన్నయ్య |
| కోటీశ్వరి | .... | సుందరి |
| వెంకుమాంబ | .... | డాక్టర్ తల్లి |
| సురభి కమల | .... | రాజీ అత్త |
| జగదీశ్వరి | .... | డాక్టర్ చెల్లెలు |
| మద్దాల కృష్ణమూర్తి | .... | మునిసిపల్ చేర్మన్ |
| వి. కే. ఆచారి | .... | శరభయ్య |
| పి. వి. యస్. రాజు | .... | బోడిసామి |
| గణపతి భట్ | .... | పోలీస్ |
| ఎస్. ఆర్. లక్ష్మి | .... | గాయకురాలు |
| టి. యస్. బి. రావు | .... | దర్వాన్ |
| టి. ఇ. కృష్ణమాచారి | .... | జడ్జి |
| వి. పి. ఎస్. మణి | .... | పోలీస్ ఇన్స్పెక్టర్ |
| మన్ మోహన్ | .... | పోటీ ప్రేక్షకుడు |
| పి. కె. కృష్ణన్ | .... | తాయెత్తు మల్లుడు |
| మాస్టర్ కృష్ణమూర్తి | .... | డాక్టర్ కుమారుడు |
| విమల | .... | డాక్టర్ ఇంట్లో ఆయా |
| వి. టి. కల్యాణం | .... | కైలాసం |
| హంసానంది | .... | ట్రాఫిక్ కాన్స్టేబిల్ |

నృత్యములు:— రాయ్ చౌదరి, కాంతా, బలరామన్, జయరామన్, రాజేశ్వరి,
జమున, చొక్కమ్మ, చెల్లం, చంద్ర, సరోజ — శకుంతల
మరియు — జెమినీ నటీనటులు



# RAJEE, MY DARLING

## SYNOPSIS

AMU, the man without a home or place, happens to save Rajee from a accident. She is a flower-seller. She blind. And Ramu, taking pity on her, orts her home.

Rajee, for all her blindness, is quick to ine the innate goodness in Ramu. ey get to like each other, they sing and l flowers together, and soon a deep but nt affection suffuses their existence.

One day Ramu makes the acquain- nce of an Eye Specialist. Learning from n that some sightless eyes can be made see a great hope seizes him, and he ings Rajee to the Doctor for consul- ion.

The Doctor pronounces Rajee's eyes rable but the operation will cost a ousand rupees. Ramu wants to get the ney somehow, by begging or borrow- . He risks his neck to win the amount a boxing contest with a stalwart, only enrich a pair of crooks who waylay him d rob him Finally he gets the sum as a esent from a rich businessman during e of his drunken moments and pays it the Doctor.

The Doctor performs the operation and jee gains her sight. But she cannot hold Ramu, for he is not there at the ppy moment. He is languishing behind son bars, unknown to her being wron- found guilty of theft.

Rajee searches for Ramu everywhere it does not avail her. Meanwhile mu is sentenced to a further term for empting to escape from prison.

Now Rajee's aunt, the only guardian s, leaving her open to the importuni- s of her sensuous landlord. And life hout Ramu becomes for her a tragedy der to bear than life without eyes.

he decides to end her life and her ubles with it. But she is saved from wning in the sea by no others than the ctor's mother and sister They very dly take her home to live with them. they get for her a situation as a nurse h the Doctor, so that she may pave way and not be a dependant.

But the Doctor suffers in consequence as he falls in love with Rajee, but is unable to pursue his suit because he is aware of Rajee's longing for Ramu He is however led on to an open confession of his love for her, and to plead for him- self, when Rupa, a girl who has been nur- turing an onesided and unreciprocated love for him, discovers his preference for Rajee and precipitates matters.

Rajee is torn by a conflict of love and gratitude, and she decides to leave the Doctor's place. But the Doctor's mother intercepts her and, what is more, persua- des her to marry her son and save his life and happiness instead of pining for Ramu who has become a mere dream and a memory.

Rajee reconciles herself to a married life with the Doctor She bears him a son whom she names after Ramu.

Ramu is at last released from prison He makes haste to see Rajee, to know whether she has been blessed with sight and, there, learns of her present status.

He stands before the Doctor's home, now become hers too, in appearance like a beggar, yearning beyond measure to catch but a glimpse of her with eyes that can see Sheis waiting, as it were, on the threshold, as if to fulfil his soul's longing. She sees him too, yet knows him not as *he*. But, during the course of the events of the day, Ramu discovers with joy and satisfaction that through the mists of the long years of his exile, her memory of him shines bright like a lone star.

This is enough for Ramu. He accepts the present of a flower from her, and fades out of her life for good, without disclosing his identity to her, with an abiding joy that his darling is happy.



A GEMINI PICTURE

రాము, ఇల్లూవాకిలీ లేనివాడు. ఒకనాడు వీధివెంట వెళ్లుతూ కారు కింద పడబోయే రాజీని రక్షిస్తాడు. రాజీ పువ్వులమ్మే చిన్నది, గుడ్డిది. ఒక్క మేనత్త తప్పితే ఆమెకు కూడా నాఅన్నవారు లేరు. ఆమె మీద జాలిపడి, రాము ఆమె నింటివద్ద దిగబెడతాడు.

కళ్లతో రామూనుచూడలేకపోయినా, రాజీ అతని మంచితనం ఇట్టే గ్రహిస్తుంది. ఒకరిమీద ఒకరికి ఇష్టం కలుగుతుంది. కలిసి పాడుకుంటూ పువ్వులమ్ముతారు. క్రమ క్రమంగా గాఢమూ పవిత్రమూ అయిన అనురాగం వాళ్ల హృదయాల్లో నిండిపోతుంది.

ఒకనాడు రాము ఒక గొప్ప కంటివైద్యుణ్ణి చూడడం తటస్థిస్తుంది. చూపులేని కొన్నికళ్లకు మళ్లీచూపురావడానికి వీలుందని తెలుసుకుంటాడు. ఎంతో ఆశతో ఆత్రతతో రాజీని వైద్యునివద్దకు తీసుకు వెళ్తాడు.

డాక్టర్ రాజీకి కళ్లు వస్తాయంటాడు. కాని ఆపరేషనుకు వెయ్యి రూపాయిలవుతుందంటాడు, ఆ సొమ్మెలాగో ఓలాగు తేవాలని రాము అనుకుంటాడు. ప్రాణానికి గూడా తెగించి ఒక గొప్ప ముష్టి యుద్ధవీరునితో పోటీచేస్తాడు. వెయ్యిరూపాయిలు ఈనాం సంపాదిస్తాడు. కాని దానిని తుంటరులు అపహరిస్తారు. తర్వాత, తాగిన సమయంలో ఒళ్లు మరిచిపోయిన ఒక ధనికునితో పరిచయమై, అతనివద్ద వెయ్యిరూపాయిలు పుచ్చుకొని డాక్టర్ కిస్తాడు.

డాక్టర్ ఆపరేషన్ చేస్తాడు. రాజీకి కళ్లువస్తాయి. కాని రామూను మాత్రం కళ్లారా చూడలేకపోతుంది. ఎంచేతంటే, ఆ ఆనంద సమయంలో రామూ అక్కడుండడు. అన్యాయంగా చోరీనేరంమోప బడ్డంచేత జెయిలులో తపిస్తూంటాడు.

రాజీ, రామూకోసం ఎన్నిచోట్లనో వెతకుతుంది. లాభం లేక పోతుంది. జెయిలులోనుంచి తప్పించుకోబోయే రాము పట్టుబడి మరికొన్ని సంవత్సరాలు కఠినశిక్షకు పాలౌతాడు.

ఇంతలో రాజీ మేనత్తకూడా చనిపోతుంది, ఆమె ఇంటి యజమాని ఆమెమీద కన్నువేసి నానా బాధలు పెడుతుంటాడు. రామూ కనపడడు. తీరా కళ్లువచ్చాకే బ్రతుకు చీకటైపోతుంది.

రాజీ ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకుంటుంది. సముద్రంలోపడి మునిగిపోతూన్న రాజీని డాక్టర్ తల్లీ, చెల్లెలూ రక్షిస్తారు. వాళ్ల ఇంటికి తీసుకు వెడతారు. అక్కడే ఉండమని కోరతారు. ఊరికే ఒకరి మీద ఆధారపడి ఉండడానికి ఇష్టపడనిరాజీని అక్కడ నర్సుగా ఉండడానికి వాళ్లు ఒప్పిస్తారు.

మెల్లగా డాక్టర్ కి రాజీమీద ప్రేమ కలుగుతుంది. కాని ఆమెధ్యాస ఎప్పుడూ రాము మీదనే ఉన్నదని తెలుసుకుని, తన సంగతి ఆమెతో చెప్పలేకపోతాడు.

ఇలా ఉండగా రూప అనేయువతి డాక్టర్ని గాఢంగా వలుస్తుంది. అతని కామెమీద ఇష్టం ఉండదు. అసూయవల్ల రూప రాజీని అవమానిస్తుంది. ఆ సమయంలో డాక్టర్ తన ప్రేమను రాజీ దగ్గర వెళ్లబోసుకుంటాడు.

రామూను మరిచిపోలేదు, డాక్టరంటే ఎంతో కృతజ్ఞత, రాజీ మనస్సు ఎంతైనా క్షోభపడుతుంది. డాక్టరు ఇల్లువిడిచి పోబోతుంటుంది. డాక్టర్ తల్లి ఆమెను ఆపి " రాము ఇంక కలగానే మిగిలి పోయాడుగాని కనపడదనీ, తనకు ఒకే ఒక్క కొడుకైన డాక్టర్ని పెళ్లాడి అతన్నీ తన కుటుంబాన్నీ కాపాడుమనీ " మరీ మరీ వేడుకుంటుంది.

రాజీ ఒప్పుకుంటుంది. డాక్టర్ని వివాహమాడుతుంది. ఆమె కొక కుమారుడు కలుగుతాడు. వానికి ' రాము ' అనిపేరు పెట్టుకుంటుంది.

అంతలో రాము జెయిలునుంచి విడుదల అవుతాడు. రాజీ ఎలా ఉందో చూడడానికి తొందరగావస్తాడు. ఆమె స్థితిగతులన్నీ తెలుసుకుంటాడు.

రాము డాక్టర్ ఇంటిముందు నిలబడతాడు. రాజీ నొక్కసారి కళ్లారా చూద్దామనుకుంటాడు. తాను రాజీని చూస్తాడు. రాజీ అతన్ని చూసినా పోల్చుకోలేదు. రాజీ ఆనందంగా ఉందనీ తన్ను మరిచిపోలేదనీ మాత్రం తెలుసుకుంటాడు. సంతృప్తి పడతాడు. ఒక్క పువ్వుస్మృతి చిహ్నంగా ఆమె వద్దనుంచి తీసుకుని. ఆమె జీవితంనుంచీ కథనుంచీ కూడా అంతర్ధానమౌతాడు.



# పాటలు

## 1. రాజీ

మీరైన చూసి తెలుపరమ్మా
ఏరైనగాని వచ్చేరేమో ॥
దూరాన ఏవో అడుగులేమో
నాలోన నడచెనమ్మా !
పేరెత్తి నన్నెవరోపిలిచేరో ఏమో !
నోరార నన్నెవరోపిలిచేరో ఏమో ॥
ఏనాటి ఆశలో లోన మూగె,
    ఉండుండి నాగుండె ఊయాలలూగె,
    బేలనని, నిరుపేదనని,
    తలచేనో - మసలేనో - మరచేనోగాని ॥



## 2. రాజీ

అమ్మా ! ఇవిగోనమ్మా ! ఇపుడే కోసినవమ్మా !
ఘుమ్మను వాసనవమ్మా ! కొనరా ! ఈ సందెవేళ !
మల్లెపూలు, మొల్లపూలు,
కల్వపూలు కావాలా ?
ఎన్నెన్నోవన్నె వన్నెపూలు,
చిన్నారి కన్నెపూలు,
ఏవైనా కావాలా ?
అమ్మా ! కన్నులు చూడనివమ్మా !
    వలపులు వాడనివమ్మా !
అమ్మా ! కొనరా ! అయ్యా ! కొనరా !

ఒయ్యారిమెడలో ఊయాలలూగే పూలో !
మేలైన జడలో నీలాలదాగే పూలో !
రోజాలె కావలో ! విరజాజులే కావాలో
అందాలవేరి, చందాలవేరి,
ఏవైన కొంటారా ?
మల్లెజాజీ మొల్లరోజా
ముందారాలు కల్వలో
ఎన్నెన్నో వన్నెవన్నె పూలో
చిన్నారి కన్నెపూలో
ఏవేవి కావాలో ॥



## 3. కచ్చేరి పాట

రమ్మని చెప్పిరావే పోవే
నెమ్మది సామిని నమ్మితినేగదే ॥
ఓసకి వానికి దాసియె వెగటాయె.
చేసిన తియ్యని బాసలిలాగాయె ॥
ఏసతి కౌగిట నాసామిలోగెనో
వేసరి ఎటదాగెనో, ఏమో !
వాకిట కాటుక చీకటిమూసెనే !
నాకలమాసెనే, నవసివేచియున్నానే ॥

## 4. రాజీ

అమ్మా! ఇవిగోనమ్మా! దయాతోరారో! కొసరో
మల్లెపూలో ! ఏరైనకొందురో ! [రారో
ఈమాట విందురో ! అమ్మా ! అయ్యా !

## 5. రాజీ

మనగలనా, శూన్యము ఈ లోకాన ॥
కరుణానిధి, నినునే, కనులార కనుగొననా గడియైన ॥
వెదకి అలసితిని, చెదరెమనసు, నీవే నాకై రావా !
రాజీ, యనినను జాలిగచేరి ఏకాకి నిక పిలిచేవా ॥
ఇటులౌనా, నాతీయని కలలే, ఆశలె బరువాయెనా ?
తీరా కన్నులు తెరచినవేళ బ్రతుకే చీకటియైన ॥

## 6. నృత్యమాల

(1) నావికులు :



హాలిడే ! హాలిడే ! హాలిడే !
ఒన్ డే కంప్లీట్ జాలిడే !
ప్రేంసే డార్లింగ్ మిలేంగే
హ్యాప్పీ గ్రీటింగ్ కరేంగే !
హాలిడే ! హాలిడే ! హాలిడే !
ఒన్ డే కంప్లీట్ జాలిడే !
ఇడ్లీ సాంబార్ .........
డిగ్రీ కాఫీ హాయ్ హాయ్ !
మౌంట్ రోడ్ మ్యూసియం మెరీనా !
పట్నం చక్కర్ కరానా !
అంతాకల్సీ దేఖేంగే !
ఈ రోజ్ జల్సా కరేంగే !
ఎన్నో మజాలున్నాయ్ !
ఎన్నో కుషీలున్నాయ్ !
జాయింగే, గాయింగే, నా చేంగే !

(2) పల్లెవాళ్లు

మగవాళ్లు – ఆడవాళ్లు :

హోరుమనేరా కడలి జోరుమనేరా పడవ ఊగిపోయెరా !
నావలాగ మా బతుకు సాగిపోయెరా ॥

మగ :—సంకల గంపల్లోన సందువాలున్నాయా ?
వంకరవయ్యారినడక లెందుకే ?
ఓలె – వగలాసోకేల పడుసులేదకే ?

ఆడ :—పొలసా, సొరచేపలు, మరి వాలగలూ, వంజీరాలు
వలలేసి తెండయా మామయా
మేము కలబోసి అమ్ముతాం పొండయా ॥

(3) వానలో పాట



వానలో ఆడుదాం !
గాలిలో పాడుదాం !
సొక్కుతూ సోలుతూ తేలుదాం !

(4) రూప

ఓనాడు నే చిన్నారినే
చిన్నగౌనుకట్టి, చిట్టిబొట్టుపెట్టి,
చిందులాడమంటే, చిన్నారి చిల్కలాగ నడచేదాన్ని ॥
అంతకన్న ఒయ్యారినై – అల్లనల్ల బళ్లోనికీ,
మెల్లగపోయి – చల్లగ చదివి,
ఆడుకున్నానే అహహహా –
పాడుకున్నానే – అహహహా ॥
వలపుల వన్నెల సొగసరినై
తళుకులా బెళుకులా,
వగలాడినై, వన్నెలాడినై, లాల లలాలలా ॥
ఫాషన్ చీరకట్టి, స్యాటిన్ బ్లౌజువేసి,
చాల షోకుజేసి – ఈనాడు నాట్యమాడు దాననోయి
ఓనాడు నే చిన్నారినే, ఒయ్యారినే, సింగారినే !

(5) జంట పాట

ఆడ :—అంద గాడరావోయి,
పెందలాడ పోవోయి,
ఎందుకంత దిగులోయి,
పొందుగాను రావోయి,

మగ:—చిందులాడి నాకంటి చందమామవే

ఆడ :—ఏలాటి వాడవైనా, ఈలాటి తొందరౌనా ?

మగ:—రంగులుచూసి, రాగముచూసి,
పొంగిపోతినే బంగరు బొమ్మా !

ఇద్దరు :—పాలపిట్ట జంటల్లె, పావురాల జంటల్లె,
గాలిలోన జోడుగా తేలిపోదామా ?

(6) గుడ్‌బై మద్రాస్



అందరు:—హాలిడే ! హాలిడే ! హాలిడే !
ఒన్‌డే కంప్లీట్ జాలిడే - హాలిడే
హాలిడే ఖతం హోగయా !

మగ :—తల లల్ల లల్ల లాల లలా
ఆడ :—లాల లలా
మగ :—తల లలల లలల లాల
లాల లాల లాల లల్లా.
అందరు :—చీరియో, చీరియో, చీరియో.
చీరియో, చీరియో, చీరియో.
మగ :—తల లల్ల లాల లాల లాల లాల లలా
ఆడ :—చీరియో, చీరియో, చీరియో,
చీరియో, చీరియో, చీరియో,
మగ :—గుడ్‌బై లేడీస్ !
ఆడ :—టా ట టా టా.
మగ :—గుడ్‌బై ఫ్రెండ్స్ !
ఆడ :—టా ట టా టా.
మగ :—గుడ్‌బై మద్రాస్।

7. నేపథ్య గేయం

ఇంతేనా ! బ్రతుకంతా ఇంతేనా !
కడచినదంతా కలయేనా !
ఎరుగరో ! ఎరుగరో ! ఆడదానిబాధలు !
హృదయాన చీకటైన, బ్రతుకంత భారమైన,
ఏలాగు చూపగలదో – లోలోన లేనిహాయి ॥

కన్నులిచ్చెనని, కనికరించెనని,
మనసులేనిదే మనువైపోయెనే !
కదలజాలని శిలయైపోయెనే !
కడకుదైవమే గతియనుకొనెనే !

కాలనదిని కెరటాలు తాకిన,
కరకురాళ్ళయిన కరగిపోవగా,
మగువ హృదయమే మారిపోవదా !
మనసున వేదన మాసిపోవదా !

మధురవసంతం రాకమానునా,
మనసూ మనసూ కలిసిపోయినా ?
జిలిబిలి నవ్వుల చిన్నికూన
ఒడిలోన దాగినా మమతరేగినా ?



8. రాజీ

నిండు వెన్నెల మల్లెలలో నిదురపోవానెలరాజా !
నిదురపోవోయీ ।
నీలి నీలి నీ కన్నుల నీడలూగుతున్నాయి !
కలువ పూవురేకులలో కలలుమూగుతున్నాయి !
హాయి నిదురపోవోయీ ! ఆయి ఆయి ఆయీ !
గాలి అలల పడవలలో తేలియాడె వాసనలు ;
సోలిసోలి ఝుం ఝుం అని జోలపాడెతుమ్మెదలు!
హాయి నిదురపోవోయీ ! ఆయి ఆయి ఆయీ !

Gnanodaya Press, 11, Anderson St., Madras-1

# రాజీ నా ప్రాణం

## జెమిని చిత్రం

| | | |
|---|---|---|
| సినేరియో | .... | కె. జే. మహాదేవన్ |
| మాటలు, పాటలు | .... | దేవులపల్లి కృష్ణశాస్త్రి |
| సహాయకుడు | .... | బి. హెచ్. విజయరావు |
| సంగీత దర్శకుడు | .... | యస్. హనుమంతరావు |
| సహాయకులు | .... | కె. వెంకట్రామయ్య, జి. ధనరాజ్ |
| కంపోసింగ్ | .... | రేమా |
| అర్కెస్ట్రా | .... | జెమిని |
| నృత్య దర్శకుడు | .... | రాయ్‌చౌదరి |
| సహాయకులు | .... | యం. రామమూర్తి, హెచ్. ఆర్. అప్పాకుట్టి |
| కళాదర్శకత్వం | .... | యం. యస్. జానకిరాం |
| సహాయకుడు | .... | పి. ఆర్. యన్. స్వామి |
| రంగ నిర్మాణం | .... | పి. కే వేణు |
| సహాయకుడు | .... | బి. నాగరాజన్ |
| రంగ చిత్రీకరణ | .... | యం. సహాదేవన్, జి. యం. ఎ. పుష్పరాజ్ |
| రంగా లంకరణ | .... | ఎన్. త్యాగరాజన్ |
| సహాయకులు | .... | యన్. జే. కన్నయ్య, యం. ఆర్. రామానుజం |
| వస్త్రాలంకరణ | .... | యన్. శ్రీరాములు, యన్. యస్. బాలకృష్ణన్ |
| సహాయకుడు | .... | టి. యన్. రామమూర్తి |
| మేకప్ | .... | సహాదేవరావ్ తప్‌కిరే |
| సహాయకులు | .... | పి. సి. సి. పిళ్లై-యు. నరసింహరావు, బి. ఆర్. సింగ్ |
| ఛాయా గ్రహణం | .... | సి. ఎ. యస్. మణి |
| సహాయకులు | .... | యం. యం. శర్మ, యన్. బాలకృష్ణన్, యస్. బాషా |
| లైటింగ్ | .... | పి. మునుసామి |
| స్టిల్సు | .... | యల్. కే. రావు |
| శబ్ద గ్రహణం | .... | యం. శ్యామసుందర్ |
| సహాయకులు | .... | డి. జయరామన్, యన్. రఘునాథన్ |
| రికార్డింగ్ | .... | అర్. సి. ఎ. సౌండ్ సిస్టమ్ |
| ఎడిటింగ్ | .... | యం. ఉమానాధరావు |
| సహాయకులు | .... | యం. యస్. పి. హరన్, ఎ. పరమశివన్ |
| ప్రోసెస్సింగ్ | ... | వి. రామస్వామి |
| సహాయకులు | .... | ఆర్. రంగస్వామి, వి. సేతురామన్, వి. సౌందర రాజన్, [కే. యతిరాజ్ |
| కంటిన్యూయిటి | .... | కే. యస్ రామరావు |
| డైలాగ్ డైరెక్టర్ | .... | బి. హెచ్ విజయరావు |
| అసిస్టెంట్ డైరెక్టర్ | .... | రామనరసు |

డైరెక్టర్: కే. జే. మహాదేవన్

స్టూడియో: జెమిని

